తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

GREATER HYDERABAD ZONE

## బస్ పాస్ ల కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు విద్యార్థులు పాటించవలసిన సూచనలు:

- విద్యార్థి బస్ పాస్ కోసం **తప్పనిసరిగా ఆన్ లైన్ లో** టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ http://online.tsrtcpass.in **ద్వారా** దరఖాస్తు చేసుకోవాలి. **పూరించిన** దరఖాస్తు **ఫారములు సంబంధిత విద్యాసంస్థ** పేరు మరియు **విద్యాసంస్థ** బస్ పాస్ కోడ్ కింద సేవ్ **చేయబడతాయి**. ఆన్ లైన్ ద్వారా విద్యార్థి బస్ పాస్ కోసం దరఖాస్తు చేసిన తరువాత అతను / ఆమె కంప్యూటర్ ముద్రిత రసీదును తీసుకొని భద్రపరచుకోవలెను.

- బస్ పాస్ కోసం **ఆన్ లైన్ లో** దరఖాస్తు **చేసే విద్యార్థులు వారు చదివే విద్యాసంస్థ** బస్ పాస్ కోడ్ **కోసం అడ్మినిస్ట్రేటివ్ ఫీజు** చెల్లించినదీ **లేనిదీ తెలుసుకోవలెను. అడ్మినిస్ట్రేటివ్ ఫీజు** చెల్లించిన విద్యాసంస్థ **లకు చెందిన** విద్యార్థుల **కు మాత్రమే** బస్ **పాస్‌లు ఇవ్వబడును.**

- బస్సు పాస్ కోసం దరఖాస్తు **చేసే** విద్యార్థి **ఫుల్ టైం కోర్స్ రెగ్యులర్ విధానం లో చదువుతూ** ఉండాలి.

- **సీబీయస్ఈ, ఐసీయస్ఈ మరియు** ఐఎస్ సి **సిలబస్ తో** XI మరియు XII తరగతి **చదువుతున్న** విద్యార్థులు **మరియు ఇతర బోర్డు ల లో చదివిన** విద్యార్థులు "పాసెస్ ఫర్ స్కూల్ చిల్డ్రన్ (ఎస్ఎస్‌సీ, **సీబీయస్ఈ, ఐసీయస్ఈ మరియు** ఐఎస్ సి)" ("Passes for School Children (SSC, CBSE, ICSE, ISC)") లింక్ ద్వారా స్టూడెంట్ బస్ **పాస్ లు ఆన్ లైన్ లో** దరఖాస్తు చేసుకోవాలి.

Scanned by CamScanner

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

GREATER HYDERABAD ZONE

- విద్యార్థి బస్ పాస్ కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు ఎటువంటి తప్పులు లేకుండా పేరు, అడ్రసు, చదివే కోర్సుల వివరాలను సవివరంగా నమోదు చేయాలి.

- విద్యార్థులు లేటెస్ట్ పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటో ను అప్ లోడ్ చేయవలెను. ( ఫోటో పొడవు 4.5 సెం.మీ మరియు ఫోటో వెడల్పు 3.5 సెం.మీ ఉండాలి. ఫోటో సైజు 50 కెబి మించకుండా ఉండాలి. ఫోటో * .జెపిజి ఫార్మాట్ లో ఉండాలి). (గమనిక: సెల్ఫీ ఫోటోలు మరియు గ్రూప్ ఫోటోలు ను కలిగి ఉన్న దరఖాస్తులు తిరస్కరించబడతాయి)

- విద్యార్థి అర్హత కలిగిన / సరైన బస్ పాస్ ను మాత్రమే ఎంచుకోవాలి. ఉదా: సబర్బన్ పరిమితులు దాటి ఉన్న సంస్థలో చదువుతున్న విద్యార్థులు **అర్హత ప్రకారము గ్రేటర్ హైదరాబాద్ పాస్ లేదా డిస్ట్రిక్ట్ రూట్ పాస్ మాత్రమే ఎంపిక చేసుకోవాలి.**

- సాయంత్రం వేళ నడపబడే కళాశాల లో చదువుతున్న విద్యార్థులు నిరుద్యోగ సర్టిఫికేటును సమర్పించాలి.

- **స్టైపెండ్ లేదా ఫెలోషిప్ తీసుకుంటున్న విద్యార్థులు స్టూడెంట్ బస్సు పాస్ పొందుటకు అనర్హులు.**

- 35 సంవత్సరాలు నిండిన లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న విద్యార్థులు **స్టూడెంట్ బస్సు పాస్ పొందుటకు అనర్హులు.**

- **ఫ్రీ ( సిటీ & డిస్ట్రిక్ట్ ), రూట్ ( సిటీ & డిస్ట్రిక్ట్ ) పాసులు తీసుకునే విద్యార్థులు బస్సు పాస్ రూట్ ను నివాస స్థలం చిరునామా నుండి విద్యాసంస్థ చిరునామాకు మాత్రమే నమోదు చేసి బస్ పాస్ ను తీసుకోవాలి.**

Scanned by CamScanner

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

GREATER HYDERABAD ZONE

- 12 సంవత్సరాల వయస్సుండి 7 వ తరగతి చదువుతున్న బాలురు మరియు 18 సంవత్సరాల వయస్సుండి 10 వ తరగతి చదువుతున్న బాలికలు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కోసం అర్హులు . ఈ ఫ్రీ పాస్ లు ప్రతి సంవత్సరం జూన్ , జులై నెల మొదలుకొని సెప్టెంబర్ 30 వ తేదీ వరకు మాత్రమే జారీ చేయబడతాయి. తదుపరి ఫ్రీ పాస్ లు ఇవ్వబడవు. ఫ్రీ పాస్ పోగొట్టుకున్నను లేదా చిరిగినను మరియొక ఫ్రీ పాస్ 30 వ తేదీ సెప్టెంబర్ తర్వాత ఇచ్చే అవకాశం లేదు.

- విద్యార్థి బస్ పాస్ దరఖాస్తు పత్రాన్ని ఆన్ లైన్ లో ధ్రువీకరణ చేస్తున్నప్పుడు, ఆ సంస్థ యొక్క ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్, ఆ విద్యార్థి యొక్క వివరాలను సరి చూసుకుని సరైన విద్యార్థి ఐతే , తమ సంస్థ విద్యార్థులకు బస్సు పాస్ లను జారీ చేయటానికి టిఎస్ఆర్టీసీ చే విద్యాసంస్థ కు ఇవ్వబడిన ప్రత్యేక యూజర్ లాగిన్ అకౌంట్ ద్వారా దరఖాస్తు ఫారమును ఆర్టీసీకి ఆన్ లైన్ లో ఫార్వార్డ్ చేయాలి. ఆన్ లైన్ ద్వారా విద్యార్థి బస్ పాస్ కోసం దరఖాస్తు చేసిన తరువాత వచ్చే కంప్యూటర్ ముద్రిత రసీదును ఆ సంస్థ యొక్క ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్ ధ్రువీకరణ చేయాలి.

- ఆన్ లైన్ ద్వారా విద్యార్థి బస్ పాస్ కోసం దరఖాస్తు చేసిన తరువాత అతను / ఆమె కంప్యూటర్ ముద్రిత రసీదును ఆ సంస్థ యొక్క ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్ లతో ధ్రువీకరణ చేయించుకుని , విద్యాసంస్థ యజమాన్యము చే తన దరఖాస్తు ఫారము ఆర్టీసీకి ఆన్ లైన్ లో ఫార్వార్డ్ చేయబడినదీ లేనిదీ విద్యాసంస్థ లోనే నిర్ధారించుకొని, విద్యార్థి బస్ పాస్ పొందే నిర్దిష్ట తేదీన అతను / ఆమె ఎంచుకున్న బస్ పాస్ కౌంటర్ కు వెళ్ళవలెను.

Scanned by CamScanner

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

GREATER HYDERABAD ZONE

- బస్ పాస్ లు తీసుకునే విద్యార్థులు ఈ క్రింద తెలియజేయబడిన 22 బస్సు పాస్ కేంద్రాల్లో బస్సు పాసులు పొంద వచ్చును.

1. రేతిఫైలు-సికింద్రాబాద్ 2. ఓల్డ్ సీబీఎస్-హాంగర్ 3. సనత్ నగర్ 4. మెహదీపట్నం 5. చార్మినార్ 6. అఫ్జల్ గంజ్ 7. ఉప్పల్ 8. ఈ సి ఐ ఎల్ క్రాస్ రోడ్ 9. దిల్ సుఖ్ నగర్ 10. ఇబ్రహీం పట్నం 11. మేడ్చల్ 12. కాచిగూడ 13. కూకట్ పల్లి బస్సు స్టేషన్ 14. షాపూర్ నగర్ 15. బి హెచ్ ఈ ఎల్ -కీర్తి మహల్ 16. ఎస్ జి ఓ కాలనీ 17. హయత్ నగర్ 18. శంషా బాద్ 19. మిధాని 20. మొయినాబాద్ 21. పఠాన్ చెరు 22. ఘట్ కేసర్ .

- బస్ పాస్ కౌంటర్ ను వదిలి వెళ్ళేముందు తప్పనిసరిగా మీకిచ్చిన టికెట్ పై ప్రీ ప్రింటెడ్ టికెట్ నెంబర్ టికెట్ యొక్క ఎడమ పైభాగము వైపు మరియు కంప్యూటర్ ద్వారా ప్రింట్ చేయబడిన ప్రీ ప్రింటెడ్ టికెట్ నెంబర్ టికెట్ యొక్క కుడి ఎగువ భాగము వైపు ఒకే నెంబర్ ప్రింట్ అయినదీ లేనిదీ సరి చూసుకోవలెను. ఏదైనా తేడా ఉన్నయెడల అట్టి టికెట్ ను అప్పుడే తిరస్కరించ వలెను.

- విద్యార్థి నమోదు చేసిన వ్యక్తిగత వివరాలు, ఎస్ఎస్సీ వివరాలు, విద్యాసంస్థ మరియు కోర్సు వివరాలు సరైనవై ఉండాలి. ఎవరైనా విద్యార్థి బస్ పాస్ పొందే అర్హత లేకుండా, వివరాలు నమోదు చేసి బస్ పాస్ తీసుకున్నట్లయితే, అతని/ఆమె పై తీసుకునే క్రమశిక్షణా చర్యలలో భాగంగా బస్ పాస్ ను జప్తు చేయడమే కాకుండా టిఎస్ఆర్టీసీ నష్టపోయిన మొత్తాన్ని వసూలు చేయడం తో పాటు, అతని/ఆమె పై చీటింగ్ కేసును బుక్ చేయడం జరుగుతుంది.

ఎ. పురుషోత్తం

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

గ్రేటర్ హైదరాబాద్ జోన్ & ఐటీ

టిఎస్ఆర్టీసీ

Scanned by CamScanner